# నేను దర్శించిన పెద్దలు

## ----శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు

పుట్టపర్తి వారి అభినందన సంచిక నుండి

(3-5-1977 - కడప వివేకానంద ఆడిటోరియంలో జరిగిన అభినందన సభ)

**''తెనుగుదేశంలో నన్నాకర్షించినవారు తక్కువ. వారి పేరు ప్రతిష్టలు బట్టి దగ్గర జేరేవాణ్ణి. కాని వారి ప్రవర్తన, వారి మాటలు బెడిసికొట్టేవి"** - అని నిర్భయంగా చెప్పిన ఆ మహామహుడికి, సరస్వతీపుత్రుడికీ నమస్సులతో!

కాపీరైటు హక్కుల ఉల్లంఘన ఉద్దేశమేమీ లేదని తెలియచేసుకుంటూ

భవదీయుడు

మాగంటి వంశి

http://www.maganti.org/

# నేను దర్శించిన పెద్దలు

**డా. పుట్టపర్తి**

నా చిన్ననాళ్ళలో నన్నెక్కువ ఆకర్షించినవాడు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారేనని చెప్పాలి. ఆయన పద్యానికంటే గద్యం నన్నెక్కువగా ఆకర్షించింది. ఆయన సంగీతమంటే నాకెంతో గౌరవం. తిరుపతిలో నేను విద్య నభ్యసించినప్పుడు మా గురువు లొక్కక్కరూ మహా మేరువులు. కపిస్థలం కృష్ణమాచార్యుల గారి సంస్కృత ఆంగ్లరచనలు పలుమారు చదువుకొనేవాణ్ణి. డి. టి. తాతాచార్లుగారు ఆద్యంతం శాస్త్ర స్వరూపి మీమాంసా శాస్త్రంలో వారితో సమానమైనవారు భరత ఖండంలో లేరు. పరమ సాహితీ రసికుడు. నేనానాళ్ళలో సంస్కృత విద్యార్థినైనా ఆంగ్లంపై యెక్కువ మోజు. ఆనాళ్ళలో అనంతపురం కళాశాలలో, కజిన్స్ 'షెల్లీ'ని గూర్చి మూడురోజులు వుపన్యాసం యిచ్చినారు. ఆ అమృతానుభూతి యిప్పటికీ మరువలేకున్నాను. వారి ఆంగ్ల రచనలు పిచ్చిగా చదివేవాణ్ణి. తర్వాత వారితో కొంత పరిచయమూ యేర్పరచుకొన్నాను.

వి. జె. పిట్ దొరసాని దయే నాకు ఇంగ్లీషులో నాలుగు ముక్కలు తెలిసేట్టు చేసింది. ఆనాళ్ళలో ఆమె భర్త పెనుగొండలో సబ్-కలెక్టరుగా వుండేవాడు. అతడక్కడే మరణించాడు. ఆమెకుకూడా అక్కడే తానూ పోవలెనని ఆశ. టి. శివశంకరం గారి ద్వారా ఆమెతో పరిచయభాగ్యం యేర్పడింది. టి. శివశంకరంగారు ఒక అపూర్వ వ్యక్తి. తిక్కన కవిత్వాన్ని అంత శ్రద్ధగా చదివినవారు చాలమంది లేరు. తెలుగులో తిక్కన వాడిన చాలా 'ఇండికేటివ్' పదాలకు సరియైనవి ఇంగ్లీషులో యెప్పుడూ వెతుక్కుంటూ వుండేవాడు పాపం! అనాడే శ్రీ కల్లూరు సుబ్బరావు మహా త్యాగిగా రాజకీయాల్లో ప్రవేశించాడు. మహాత్మా గాంధీజీని మూడు, నాలుగుమార్లు చాలా దగ్గరిగావుండి చూచాను. ఒకసారి రాజేంద్రప్రసాద్ పెనుగొండకువస్తే, వారి ఉపన్యాసం విన్నవారు అయిదుగురే! అందులో పిల్లవాణ్ణి నేనొకణ్ణి.

తెనుగుదేశంలో నన్నాకర్షించినవారు చాల తక్కువ. వారి పేరుప్రతిష్ఠలుబట్టి దగ్గరజేరేవాణ్ణి. కానీ వారి ప్రవర్తనా, వారి మాటలూ బెడిసికొట్టేవి. పైగా నా విద్యా గర్వానికి ముందు వారు ఆగేవారుకాదు. ఒక్క వేదం వేంకటరాయశాస్త్రిగారు నాగౌరవాన్ని లోగొన్నారు. శ్రీపాద వారితో పెద్ద రగడే జరిగిపోయింది. చెళ్ళపిళ్ళ వారుకూడా నన్నెక్కువ ఆకర్షించలేదు. తిరువాన్కూరులో చాలమంది అపూర్వ వ్యక్తులను చూచాను. అక్కడ మహమ్మదీయులుకూడా గొప్పగా సంస్కృతం చదువుతారు. మనుష్యుడుగా, పండితుడుగా నాపై తీరనిముద్ర వేసినవాడు శూరనాడు కుంజన్‌పిళ్లె. ఆయన మూడు ఎం. ఏ. పట్టాలను తీసికున్నాడు. దానికేమిగానీ, సంస్కృత సాహిత్యంలో మహాసముద్రం ఆయన అంత పాండిత్యమూ, అంత మంచితనమూ మరొక్కరిలో నేను చూడలేదు. గోపాలపిళ్ళెగారూ అట్టివారే. శూరనాడు కుంజన్ పిళ్ళెగారు ఎన్నో మహాకావ్యాలు 'ఎడిట్' చేసినారు. ఆనాళ్ళలో రామస్వామి మొదలియార్ మాకు వైస్-ఛాన్సలర్. ఎంత గొప్పవాడో అంత సామాన్యజీవితం గడిపేవాడు. సి. పి. రామస్వామి అయ్యర్‌గారిని అప్పుడే చూశాను. అక్కడనుండి ఢిల్లీ పోవటంతో మరికొందరు మహావ్యక్తులు దర్శనమిచ్చారు. ఆనాళ్లలో సర్దార్ పణిక్కర్‌తో నాకెక్కువ సాన్నిహిత్యం వుండేది. కె. పి. కృపలానీని చూచాను. ఆయన భార్య టాగూర్ మనుమరాలు. ఆయనకు నేనుపాడే తులసీ రామాయణం ఎక్కువ ప్రీతి.

టాగూర్ కవిత్వాలకు చక్కని భాష్యకర్త. హిందీ కవులు చాలమందితో పరిచయాలేర్పడినాయి. దినకర్, మహాదేవవర్మ, సుమిత్రానందన్ పంత్ మొదలైనవారు. దినకరూ నేనూ తరచు కలసికొనేవారం. జైనేంద్ర కుమార్‌తో యెక్కువ పరిచయం. ఆనాళ్ళలో ఒక్క చిన్న తమాషా జరిగింది. నా ఆఫీసులోనే ప్రేమచంద్ కుమార్ అమృతరాయ్ వుండేవారు. మాయిద్దరికీ యెవ్వరూ పరస్పరం పరిచయం చెయ్యలేదు. అధునా తన మర్యాదల్లో యెవ్వరైనా పరస్పరం పరిచయం చెయ్యకపోతే ప్రాణంపైకి వచ్చినట్టేగదా' దినమూ ఇద్దరమూ ఒకేచోట 'టీ' సేవించటం, అలా ఆరునెలలు జరిగింది. నాకు అసహ్యమైంది. ఒకరోజు నేనే ఫలానా అని చెప్పుకొని అతనితో పరిచయం చేసికొన్నాను. తర్వాత తరచు మాట్లాడేవారం. పంజాబ్ రచయిత్రి అమృత ప్రీతమ్‌తోకూడా యిట్లానే జరిగింది.

ఒకసారి రష్యన్ 'ఎంబెసీ' లో నాకు సన్మానం చేశారు. ఎకునిన్ మహాశయుడు నన్నెంతో ఆప్యాయంగా చూచాడు. సుమారు నూరు పుస్తకాలకుపైగా బహూకరించినాడు. ఆ రష్యన్‌కార్యాలయంలో జపం చేసికుంటూ పోతున్నాను. నావంటి చాదస్తుడు ఈ కార్యాలయంలోకి ఎప్పుడూ వచ్చివుండడేమోనని నాలో నేనే నవ్వుకున్నాను.

నన్ను ఎక్కువగా ఆకర్షించిన వ్యక్తులు జీవితంలో యిద్దరు. ఒకరు రాధాకృష్ణపండితుడు. ఆయన రాష్ట్రపతిగా వున్నప్పుడుకూడా తరచు వెళ్లేవాణ్ణి. వెళ్ళినప్పుడంతా గంటసేపైనా మాటాడేవాణ్ణి. ఆయనలో ఒక గొప్ప సుగుణంవుంది. మన ప్రాంతాల్లోనే ఎక్కువ కాలం పనిచేసినవాడుకదా. తాను చూచిన ప్రతి చిన్నవాని క్షేమమూ అడిగేవారు. భారతదేశానికి అధ్యక్షుడైనా ఆయనది అధ్యాపక మనస్తత్వమే. నేనాయన దర్శనానికి పోకపోయినప్పుడు కోపపడిన రోజులుకూడా వున్నాయి. ఒకసారి ప్రపంచ శాంతిమహాసభలకు ఢిల్లీ వెళ్ళాను. అప్పుడాయన వైస్-ప్రెసిడెంట్. కారులో ఆఫీసుకు పోతూ అదాటుగా చూచాడు. పిలిపించి కోపపడినాడు. క్షమాపణ చెప్పుకున్నాను. ఆయన పాండిత్యంపై నాకెంతో మోజు.

నన్ను ప్రబలంగా ఆకర్షించిన రెండవ వ్యక్తి అరవిందఘోష్. పాండిచ్చేరికి తరచు వెళ్ళేవాణ్ణి. ఆయన గద్యంపైకంటే పద్యంపైన నాకెక్కువ ప్రీతి. ఎన్నిసార్లు ఆయన దర్శనం చేసికున్నానో చెప్పలేను. ఇప్పటికీ అరవిందుని ప్రభావం నా జీవితంపై ఎక్కువ.

నేను చూచిన ఇతర గొప్ప వ్యక్తులు గోల్వాల్కర్- ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, శ్రీపాద అమృత డాంగే మొదలైనవారు. డాంగేగారి 'ప్రిమిటివ్ కమ్యూనిజం' చాలామార్లు చదివాను. శివానంద సరస్వతీ, కామకోటి పీఠాధిపతి (పెద్దవారు) మరికొందరు హిమాలయ మహాసాధకులూ ఈనాటికీ నాతో యెప్పుడూ నమస్కారాలందుకునేవారు.

ఒక్క విషయం ఈనాటికీ నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది నేను ఢిల్లీలో వుండగా మెక్‌డొనాల్డ్ అనే బ్రిటన్ రాయబారి మా ఆఫీసుకు వచ్చాడు. అతడున్నది దాదాపు 20 నిముషాలు. ఆ నియమితకాలంలో గడియారం చూచుకొంటూ ఆకాలాన్ని వివిధ శాఖలకు పంచిపెట్టినట్టుగా కనపడ్డాడు. ఆ యింతసేపూ సినిమాలో ఒక పాత్ర జాగరూకతగా నడిచినట్టూ వుండింది. ఇంటిలోనే ఒకసారి 'ప్రాక్టీసు' చేసికొని వచ్చారా అనిపించింది. ఆ గొప్ప అనుభవం యిప్పటికీ మరువలేకుండా వున్నాను వినడానికి కష్టమైనా ఒక్కవిషయం మాత్రం చెప్పలేకుండక పోతున్నాను. నేను ఢిల్లీలో 'లైబ్రేరియన్'గా వున్నప్పుడు కృపలానీ తన వేళ్ళాలు లేనిది ఎవ్వరినీ లోపలికి రానివ్వ వద్దన్నారు. ఒకనాడు ఒక పెద్ద ప్రొఫెసరు లైబ్రరీకి వచ్చాడు. ఆయనకు రెండు డాక్టరేట్లు, మూడవదానికి 'రిసెర్చి' చేస్తున్నాడు.

ప్రవేశపత్రంలేదు. నేనెట్లా ఆయన్ను అనుమానించేది. అక్కడే కూర్చొని పుస్తకాలు చదువుతానన్నాడు. సరే నన్నాను. జర్మనీ పుస్తకం ఒకటి తీసికొని పొయ్యే టప్పుడు చెప్పిపొయ్యాడు. ఆయన పొయ్యినతర్వాత పుస్తకం తిరగవేస్తే అందులో కొన్ని పేజీలు చింపుక పోయినట్టు గమనించాను. ఆయనెవరో నాకు తెలియదు. ఇచ్చిన గౌరవానికి బదులు పుస్తకంవెల మున్నూరు రూపాయల అపరాధం కట్టుకున్నాను. ఏదో ప్రసక్తిగా అన్నానంతే: ఈనాటికిన్నీ నాకు 'ఇండాలజీ'లో పని చేసిన ఆంగ్లభాషా పండితులంటే మహా గౌరవం. వారి 'సిన్సిరిటీ'కి జోహార్లర్పిస్తాను. ఇంకా చాలా అనుభవా లున్నాయి. కొన్నిమాత్రమే చెప్పాను.

పైనచెప్పిన మహామహులంతా నాకేమి నేర్పారు: నా విజ్ఞానంలోని మితిని నాకు తెలిపినారు. నేర్చిన పాండిత్యంతో గర్వగ్రంధిగా జీవితంలో ప్రవేశించిన నాకు వినయం నేర్పారు. నన్ను మనుష్యుణ్ణి చేశారు.

---

'మహాకవి' 'సరస్వతీపుత్ర' 'పద్మశ్రీ'

# డాక్టర్ పుట్టపర్తివారి

## కొన్ని రచనలు

### పద్యకావ్యములు

సాక్షాత్కారము, పెనుగొండలక్ష్మి, షాజీ, గాంధీజీ మహాప్రస్థానము, సిపాయి పితూరీ, భాష్పతర్పణము, పాద్యము, అస్త్రసామ్రాజ్యము (అముద్రితము), సుధాకలశము, ప్రబోధము, తెనుగుతల్లి, వేదనాశతకము, చాటువులు, శ్రీనివాస ప్రబంధము.

### గేయకావ్యములు

అగ్నివీణ, శివతాండవము, పురోగమనము, మేఘదూతము, జనప్రియరామాయణము.

### ద్విపద కావ్యములు

పండరీ భాగవతము

### సంగీతము

700 కృతులు అష్టాక్షరీ ముద్రలో, 250 ప్రచురితములు

## వచనకావ్యములు

ప్రబంధనాయికలు, వ్యాససంపుటి, రాయలనాటి రసికతాజీవనము, రామకృష్ణుని రచనావైఖరి, మహాభాగవతోపన్యాసములు, మహాభారత విమర్శనము, విజయతోరణము, విజయాంధ్రులు, సమర్థరామదాసు, ఆంధ్రమహాకవులు, విప్లవ యోగీశ్వరుడు, తెనుగుతీరులు, శ్రీసాయి లీలామృతము, సరోజినీదేవి, నవ్యాంధ్ర వైతాళికులు, కర్మయోగులు, వ్యాస సౌరభము, ఆంధ్రులచరిత్ర, రాయల నీతికథలు [5 భాగములు] తెనాలి రామకృష్ణుడు, అల్లసాని పెద్దన, ముక్కుతిమ్మన, వీరసావర్కార్, అరవింద యోగి, బాలగంగాధరతిలక్ చరిత్ర, వీరేశలింగంపంతులు, వాదవిజయము, రామకథ, వాగ్గేయకారులు-పదకృతి సాహిత్యం

## పరిశోధనలు

విజయనగర సామాజికచరిత్ర, జైనము, బౌద్ధము, భాషాశాస్త్రములు, ప్రాకృత వ్యాసములు, మళయాళ భాషా వ్యాసములు, వసుచరిత్ర సాహితీ సౌరభము, మహాభాగవతోపన్యాసములు, మహాభారత విమర్శనము

## ఆంగ్లము

Leaves in the Wind, Vain Glorions (Poems - 1966 Rotary Club Magazine), Bhagavatam.

## సంస్కృతము

శివకర్ణామృతము, త్యాగరాజ సుప్రభాతం, అగస్తీశ్వర సుప్రభాతం, మల్లికార్జున సుప్రభాతం, మార్కాపురం చెన్నకేశవ సుప్రభాతం.

## అనువాదములు: (మరాఠీనుండి)

బుద్ధభగవానుడు, స్వర్ణపత్రములు, భక్తాంచేగాథా, ఉషఃకాల్ (నవల)

## హిందీనుండి

గాడీవాలా, (నవల), కబీరు వచనావళి, విరహ సుఖము

## మళయాళమునుండి

కొందియిల్‌క్కురు సిలైక్కు, (కేరళ విద్యామంత్రినవల, జోసెఫ్ ముండస్సెరి,)

''మిలట్రీవాడలో జీవితచక్రం'', - దక్షిణభారత కథాగుచ్ఛం, ''తీరనిబాకీ-నాటికలు'', స్ట్రెటక్కాడు కథలు, స్మశాన దీపం

**ఆంగ్లమునుండి**

మెఱుపులు-తలపులు, అరవిందులు

**స్వతంత్ర నవలలు**

అభయప్రదానము, ప్రతీకారము, హరిదాసి

**అనువాద నవలలు**

ఏకవీర [తెనుగునుండి మళయాళమునకు] సంఘర్షణ - హంసరాజ్ రహబ్బర్, సరస్వతీసంహారం, మహారాష్ట్ర జీవనప్రభాతం

**నాటకం**

చారుదత్త - 'జమ్మలమడక'తో

**పీఠికలు**

| | | | |
|---|---|---|---|
| కురుక్షేత్రం | : గేయాలు | - | రామచంద్రరావు |
| రామచరితమానస్ | : వచనం | - | ముంగర శంకరరాజు |
| రామచరితమానసామృతం | : | - | తులసీదాసదాసి |
| రంభ, తొలకరి చినుకులు | : | - | వై. సి. వి. రెడ్డి |
| త్యాగరాజీయము | . | | |
| గీతాశయం | : వచనం | - | బాలయ్యశెట్టి |
| చీకటిలో చీలికలు | : నవల | - | గొల్లపూడి మారుతీరావు |
| వెన్నెల-వేసవి | · | - | ఆరుద్ర |
| బళ్ళారి రాఘవ | : వచనం | - | జానమద్ది హనుమచ్ఛాస్త్రి |
| రాజశేఖర చరిత్రము | : | | |
| మహాభారతము | : | | |

**వ్యాసములు**

గిరిక, సత్యాదేవి, సూరన్న ప్రభావతి, వరూధిని, సేతుబంధము, గాఢవహము, కుమారవ్యాసుడు-తిక్కన్న, రవీంద్రుడు, గురజాడ, కన్నడుల ప్రాచీనత, నాదమయుడు

త్యాగరాజు, యుగకర్త పెద్దన, మహాకవి విశ్వనాథ, రాళ్ళపల్లి, వజ్జలగ్గ, జనహీర చరిత్ర, కొన్ని సప్తశతులు, వసుచరిత్రలో వైచిత్రి, రాయలనాటి కవితాజీవనం, అల్లసానివారి అల్లికజిగబిగి, వర్ణన విధానంలో పెద్దనసంయమం, పాత్రల తీర్పులోముక్కుతిమ్మన్న నేర్పు, రామభద్రుని శయ్యలో ఒయ్యారం, స్వాతితిరుణాళ్ సంస్కృతకృతులు, వేటూరివారికి అంజలి, సంస్కృత నాటకాలలోని ప్రాకృతం, చంద్రోత్సవము, కథకళి సాహిత్యం, నన్నయ-పంపడు పోలిక, శ్రీనాథుడు-మనస్తత్వము, గద్యపద్యములు-భిన్నత, అపభ్రంశము, పాకృతభాష, శ్రీనాథుడు, శ్రీకృష్ణదేవరాయలు, అన్నమయ్య

## పద్యాలు - గేయాలు

తార లక్ష్మణునితో, శ్రీ శివస్తుతి, వేడికోలు, ఆనతి, భిక్షు, ఆంధ్రావతరణము. హుంకారము, తొలితలపులు, నీరాజనం, పాద్యము, శ్రీ అరవింద, దర్శనము, దశరథుని దేశము, జలదమార్గము, చైనా పద్యాలు, ఆశ, ఓ భ్రమరీ!

●

మ॥ బహుభాషా బహు కావ్య సంగతమతి
ప్రాగల్భ్యుఁ డుర్వీజనా
భిహితారంభుఁడు, గాన కోవిదుఁడు,
తన్వీ పంచ బాణుండు, ప్ర
త్నహిరుగ్భాగుఁడు పుట్టపర్తి కులుడౌ
నారాయణాచార్యులున్
మహిమాగణ్యుఁడొసంగె సాధు పద
శుంభ ద్బంధ మాశీస్త్రయిన్

సీ. వీ. సుబ్బన్న శతావధాని